News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :320 | ఖమ్మం | బుధవారం డిసెంబర్ 31, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## మహిళలపై పెరిగిన నేరాలు..

- వారి ప్రతిష్ఠను దెబ్బతీసే కేసుల్లో 9.02% పెరుగుదల
- గతం కంటే ఎన్‌డీపీఎస్ కేసులు 30.36% ఎక్కువ
- తెలంగాణ నేర వార్షిక నివేదికను విడుదల చేసిన డీజీపీ

మహిళల ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న ఉదంతాలు ఆందోళనకర రీతిలో పెరుగుతున్నాయి. ఇలాంటి కేసులు గత ఏడాదితో పోల్చితే ఈసారి 9.02 % పెరిగాయి. మహిళలపై నేరాల్లో 3.16 % పెరుగుదల నమోదైంది. మొత్తం నేరాల సంఖ్య మాత్రం తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో గత ఏడాది నవంబరు నాటికి 2,34,158 కేసులు రిజిస్టర్ కాగా.. ఈ ఏడాది నవంబరు వరకు 2,28,695 నమోదయ్యాయి. అంటే 2.33 % తగ్గాయి. తెలంగాణ నేర వార్షిక నివేదిక-2025 ఈ వివరాలు వెల్లడించింది. దీన్ని అదనపు డీజీపీలు మహేశ్‌భగవత్, చారుసిన్హా, అనిల్‌కుమార్, సంజయ్‌కుమార్ జైన్, ఐజీపీలు రమేశ్, చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి డీజీపీ శివధర్‌రెడ్డి మంగళవారం ఇక్కడ మీడియా సమావేశంలో విడుదల చేశారు.

**ఏటికేడు పెరుగుదల**

మహిళల ప్రతిష్ఠకు భంగం కలిగించే కేసులు 2021లో 4,476 కేసులు నమోదైతే.. తర్వాతి సంవత్సరాల్లో వరుసగా

వివరాలు 2లో..

# కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

- హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వినియోగంపైపూర్తి నిషేధం
- డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్తు వాహనాలు
- నెలకు మూడు రోజులు పారిశుద్ధ్యం మెరుగుకు స్పెషల్ డ్రైవ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 'క్యూర్' ప్రాంత ప్రక్షాళనపై జోనల్ కమిషనర్లకు దిశానిర్దేశం



హైదరాబాద్ మహా నగరాన్ని కాలుష్యరహితంగా తీర్చిదిద్దబోతున్నామని... ఇందులో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్) పరిధిలోని 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ'(క్యూర్) ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 'క్యూర్' ప్రాంత ప్రక్షాళనపై జోనల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. "రాష్ట్రాన్ని ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసుకోవాలన్న లక్ష్యంతోనే తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించుకున్నాం. 'క్యూర్' పరిధిలోని నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్‌వ్యవస్థీకరించాం. నగరంలో చెత్త నిర్వహణ అత్యంత సంక్లిష్టంగా మారింది. దీన్ని చక్కదిద్దేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. కొత్త జోనల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ యార్డుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి... పరిస్థితిని నిత్యం గమనించాలి. నెలకు మూడు రోజులు పారిశుద్ధ్యం మెరుగుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. చెరువులు, నాలాల్లో చెత్త వేసేవారిపై చర్యలు తీసుకోవాలి. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించకుండా చర్యలు తీసుకోవాలి. రహదారులపై గుంతలను పూడ్చాలి. కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్‌మెంట్ సంఘాలతో సత్సంబంధాలు ఏర్పర్చుకోవాలి.

'క్యూర్' పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్తు వాహనాలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. చెరువులు, నాలాలను ఆక్రమణల బారి నుంచి కాపాడుకోవాలి. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వాణిజ్య లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అందిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలి.

వివరాలు 2లో..




## ఇరికించాలని.. ఇరుక్కున్న ఐ బొమ్మ రవి

### పోలీసుల విచారణలో వెలుగులోకి కొత్తకోణం

### పైరసీలో మరో ఇద్దరి ప్రమేయంపై ఆరా

ఏ ప్రశ్నకైనా తడుముకోకుండా సమాధానం చెబుతాడు.. అదే ప్రశ్న మరోసారి అడిగితే కళ్లు ఉరిమి చూస్తాడు.. పైరసీ సినిమా గుట్టు బయటపడ్డాక తప్పించుకునేందుకు ఎత్తులు వేశాడు.. తనపై ఫిర్యాదు చేసిన సినిమా పెద్దలను ఇరికించాలని చూసి తానే ఇరుక్కున్నాడు.. డబ్బు కోసం అడ్డదారులు తొక్కిన ఐ బొమ్మ

వివరాలు 2లో..

## ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం..

### శత్రువుల డ్రోన్లు, మిస్సైళ్లను నిర్వీర్యం చేయడమే లక్ష్యం



- ఢిల్లీ గగనతల భద్రతపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు
- రూ. 5,181 కోట్ల అంచనాతో సుదర్శన చక్రం
- గగనతల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ప్రత్యేక దృష్టి

వివరాలు 2లో..



## వైకుంఠనాథుడి వైభోగం

- తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభం
- మాడవీధుల్లో కనువిందుగా స్వర్ణ రథోత్సవం
- శ్రీవారిని దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి



ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పది రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం.. మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు తితిదే అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.20 గంటలకు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ పర్వదినం సందర్భంగా తిరుమాడ వీధుల్లో స్వర్ణ రథోత్సవం వైభవంగా

వివరాలు 2లో..

## చొరబాటుదారులకు మమత దన్ను

- కేంద్రానికి భూమి ఇవ్వక కంచె వేయలేకపోతున్నాం
- మేం వచ్చాక పిట్టనైనా రానివ్వం: అమిత్‌షా
- ఉగ్రదాడుల్ని ఆపలేని షా రాజీనామా చేయాలి: మమత





కోల్‌కతా: ఎన్నికల్లో లబ్ధి పొందడానికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ బంగ్లాదేశీల చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. దీనివల్ల గత కొన్నేళ్లలో రాష్ట్రంలో జనాభా కూర్పు ప్రమాదకర రీతిలో మారిపోతోందని చెప్పారు. పశ్చిమబెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం కోల్‌కతాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చొరబాట్లపై బెంగాల్ ప్రజల్లోనూ కలవరం ఉందని, 2026 ఎన్నికల్లో 2/3వ వంతు ఆధిక్యంతో భాజపా అధికారంలోకి వచ్చి ఈ బెడదకు అడ్డుకట్ట వేస్తుందని చెప్పారు. ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని,

వివరాలు 2లో..

## సంక్రాంతి ముంగిట హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు

- హైవేలపై సంక్రాంతి ట్రాఫిక్ నివారణకు ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష
- జనవరి 8 నుంచి హైదరాబాద్-విజయవాడ మార్గంలో భారీ రద్దీ అంచనా
- పండుగ వేళ హైవే లేన్‌లు మూసివేసే పనులు నిలిపివేయాలని ఆదేశం
- కీలక జంక్షన్లలో భారీగా ట్రాఫిక్ పోలీసుల మోహరింపు
- ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా హై విజిబిలిటీ బోర్డుల ఏర్పాటు



వివరాలు 2లో..

## కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ విస్తృతి

- రాష్ట్రంలో 2 వేలకు మించి పాజిటివ్ కేసులు
- ఇప్పటికే 22కు చేరిన మరణాలు
- మూడేళ్లుగా అత్యధిక పీడితులు చిత్తూరు జిల్లాలోనే




రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు గణనీయంగా పెరిగాయి. గత రెండేళ్లలోనూ ఏటా వేయికి పైగా కేసులు వచ్చినా, అధికారికంగా మరణాలు నమోదు కాలేదు. ఈసారి ఏకంగా పాజిటివ్ కేసుల్లో మరణాల సంఖ్య 22కి చేరింది. అన్ని జిల్లాల్లోనూ కేసులు గుర్తిస్తున్నా.. గత మూడేళ్లుగా చిత్తూరు జిల్లాలోనే తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో 2023లో 548

వివరాలు 2లో..

## ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- స్వయం ఉపాధి కోసం రూ.75 వేల వరకు ఆర్థిక సాయం
- నూటికి నూరు శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు
- జనవరి 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచన

తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లు (హిజ్రాలు) కూడా గౌరవప్రదమైన జీవనం సాగించేలా, ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడేలా భరోసా కల్పిస్తోంది. ఇందులో భాగంగా

వివరాలు 2లో..

# కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

- మొదటి పేజీ తరువాయి

గుడ్ గవర్నెన్స్‌ను స్మార్ట్ గవర్నెన్స్‌గా మార్చాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి విభాగాలు జనవరి నుంచే నాలాల్లో పూడికతీత పనులు మొదలుపెట్టాలి. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. దోమల నివారణకు, అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని జోన్ల కమిషనర్లు చర్యలు చేపట్టాలి. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్‌ఫ్రీ నంబర్ సదుపాయం కల్పించడంతోపాటు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలి. వచ్చే ఐదేళ్లకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి. 'క్యూర్' ప్రాంతంలో వివిధ విభాగాల అధికారుల సమన్వయ బాధ్యతను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ చూస్తారు.

**నెలకోసారి స్వయంగా సమీక్ష**

'క్యూర్' పరిధిలోని హోటళ్లలో ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాలకు అందుబాటులో ఉన్న స్థలాన్ని కేటాయించి భవనాలు నిర్మించాలి. అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాలకు కార్యాలయాలను తరలించాలి. 'క్యూర్' పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాలను పూర్తిగా మ్యాపింగ్ చేయాలి. ఆక్రమణలను తొలగించి వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. పెద్దచెరువులను పునరుద్ధరించి ఆహ్లాదకర ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి. వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి పనులు చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే నగర భవిష్యత్ మారుతుంది. నెలకోసారి జోనల్ కమిషనర్లతో స్వయంగా సమీక్ష నిర్వహిస్తాను" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) రామకృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**శ్రీవారిని దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం వేకువజామున కుటుంబసభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న సీఎంకు తితిదే అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# సంక్రాంతి ముంగిట హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు

తెలుగు రాష్ట్రాల ప్రజలకు అతిపెద్ద పండుగైన సంక్రాంతి సమీపిస్తున్న వేళ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పండుగ సమయంలో అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జనవరి 8వ తేదీ నుంచే హైవేలపై వాహన రద్దీ గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు సురక్షితంగా, సజావుగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో హైవేలపై మరమ్మతులు లేదా ఇతర కారణాలతో లేన్‌లను మూసివేసే పనులను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు అన్ని లేన్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు కీలకమైన ప్రాంతాల్లో, జంక్షన్ల వద్ద అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని మంత్రి ఆదేశించారు. అలాగే, ప్రయాణికులకు స్పష్టమైన సమాచారం ఇచ్చేలా సైన్ బోర్డులు, రాత్రి వేళల్లో కనిపించేలా హై విజిబిలిటీ బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకునేలా, వారి ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# మహిళలపై పెరిగిన నేరాలు..

- మొదటి పేజీ తరువాయి

4,964, 5,464, 5,940కి పెరిగాయి. ఈ సారి 6,476గా నమోదయ్యాయి. మహిళలపై నేరాలకు పాల్పడే మొత్తం కేసులు 2024లో 19,922 రిజిస్టర్ కాగా.. ఈసారి 20,551 రికార్డయ్యాయి. హత్య కేసులు 2.9 % పెరిగాయి. మహిళలపై అత్యాచారాలు, ఆత్మహత్యకు ప్రేరేపించడం, వరకట్న వేధింపులు, కిడ్నాప్‌లు, బహుభార్యత్వం.. తదితర కేసులు తగ్గిపోయాయి. మోసపూరితంగా శారీరక సంబంధం పెట్టుకున్న ఉదంతాలపై ఈ ఏడాదే తొలిసారిగా బీఎన్ఎస్ సెక్షన్ కింద 69 కేసులు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై ఎన్సీఆర్‌పీకి 41 % మేర ఫిర్యాదులు పెరిగితే.. తెలంగాణలో మాత్రం 3 % మేర తగ్గాయి. సైబర్ నేరాల్లో దేశ వ్యాప్తంగా ఆర్థిక నష్టాలు 6 % వరకు తగ్గగా.. తెలంగాణలో 21 % తగ్గాయి. టీజీసీఎస్‌బీ ముమ్మర కసరత్తు కారణంగా ఈసారి 24498 మంది బాధితులకు రూ.159.65 కోట్లను తిరిగి ఇప్పించగలిగారు.

గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈఒక్క ఏడాదే 509 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణ చరిత్రలో ఇదే రికార్డు.

మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఈగల్ బృందం రూ.172.93 కోట్ల విలువైన డ్రగ్స్‌ను జప్తు చేసింది. ఎన్‌డీపీఎస్ కేసుల్లో గత ఏడాది (1,950)తో పోల్చితే ఈసారి (2,542) 30.36 % పెరుగుదల నమోదైంది.

**ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదు: డీజీపీ శివధర్‌రెడ్డి**

శాంతిభద్రతలు అదుపు తప్పినట్లు, నేరాలు పెరిగినట్లు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. అల్లర్ల సంఖ్య 42 % మేర తగ్గడమే పోలీసుల సామర్థ్యానికి నిదర్శనం. 14 వేలకు పైగా పోలీసు నియామకాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నయీం కేసులకు సంబంధించి జప్తులో ఉన్న భూముల క్రయవిక్రయాలు జరగకుండా నిషేధం ఉంది.

# కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ విస్తృతి

- మొదటి పేజీ తరువాయి

పాజిటివ్ కేసులు రాగా, 2024లో 514, ఈ ఏడాది ఇప్పటివరకు 491 వరకు నమోదయ్యాయి. అక్కడ వ్యాధి ఉద్ధృతికి మూలాలపై వైద్యారోగ్య, అనుబంధ శాఖలు దృష్టి సారించలేదన్న విమర్శలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలోనూ 2023లో 276, 2024లో 184, ఈ ఏడాది 99 కేసులు బయటపడ్డాయి. ఈ ఏడాది కేసుల తీవ్రతలో కాకినాడ (198), విశాఖపట్నం (158) జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆసుపత్రుల్లో చేరుతుండటంతో ప్రాణాల మీదకు వస్తోంది. పరిసరాల అపరిశుభ్రత, జాగ్రత్తలపై అవగాహన లేమి సమస్యగా మారుతున్నాయి.

**అధ్యయనం దిశగా అడుగులు**

శుభ్రత లేమి, తేమ ఉన్న పొదలు, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) సంచారం ఎక్కువ. ఇది కొత్తగా పుట్టుకొచ్చిన కీటకం కాదని, ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నా.. కీటకం ప్రమాదకరంగా రూపాంతరం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మరణాలు నమోదు కావడం కలవరపెడుతోంది. వ్యాధి పూర్వాపరాలపై లోతుగా అధ్యయనానికి, బ్యాక్టీరియాలో రకాలు గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఏటా ఏదో ఒక వ్యాధి, ప్రజారోగ్యానికి సవాలు విసిరే సమస్యలు వెలుగు చూస్తున్నందున వైద్య రంగంలో పలు విభాగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులుగా నియమించి వారి సూచనలతో పరిస్థితిని చక్కదిద్దుతోంది. తాజాగా అంటువ్యాధుల కట్టడికి జాతీయ వైద్యసంస్థలు, కీలక రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది.

# ఇరికించాలని.. ఇరుక్కున్న ఐ బొమ్మ రవి

- మొదటి పేజీ తరువాయి

రవిని 12 రోజులపాటు పోలీసులు విచారించారు. నగర సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు పర్యవేక్షణలో ఏసీపీ శివమారుతి, ఇన్‌స్పెక్టర్లు మధుసూదనరావు, నరేశ్ బృందం వివిధ కోణాల్లో సమాధానాలు రాబట్టారు. అతడు తన ఆనవాళ్లు బయటపడకుండా.. 2007లోనే క్రిమినల్ బుర్రకు పదునుపెట్టి తాను చేయబోయే పైరసీ నేరాలకు మిత్రులను పావులుగా వాడుకున్నాడు.

**సాక్ష్యాధారాలు పంపాలంటూ ఎదురుదాడి**

ఇమంది రవి ఐ బొమ్మ తదితర సైట్లలో పైరసీ సినిమాలు పెట్టి.. 2019-23 మధ్య ప్రకటనల ద్వారా రూ.కోట్లు సంపాదించాడు. తరువాత పైరసీ వెబ్‌సైట్లు పెరగటంతో అతడి ఆదాయం తగ్గింది. అదే సమయంలో పైరసీపై తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు ఫిర్యాదు చేయడంతో రవి నయా మార్గం ఎంచుకున్నాడు. అప్పటికే కాలపరిమితి ముగిసిన ఐ బొమ్మ డూప్లికేట్ పోర్టల్ వేదికగా పోలీసులకు సవాల్ విసిరాడు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు, బయటి వ్యక్తులు ఇదంతా నడిపిస్తున్నారని సినీ పెద్దలనే ఇరికించే ప్రయత్నం చేశాడు. వీఆర్ ఇన్ఫోటెక్ పేరుతో ఐ బొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను రిజిస్టర్ చేసినట్టు గుర్తించిన పోలీసులు ఆ కంపెనీకి మెయిల్ పంపారు. ఆ డొమైన్లకు తాను సర్వీసు ఇస్తున్నానని, పైరసీ సినిమాలు ఆ పోర్టల్‌లో లేవని బుకాయిస్తూ రవి సమాధానమిచ్చాడు. దీనికి సాక్ష్యాధారాలుంటే తనకు పంపాలంటూ ఎదురుదాడికి దిగడంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. వీఆర్ ఇన్ఫోటెక్ కంపెనీ ఫోన్ నంబరు ఆధారంతో నిందితుడు విదేశాల్లో ఉంటూ కథ నడిపిస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఐబొమ్మ వెబ్‌సైట్‌కు పోస్టర్ డిజైన్ చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నప్పుడు అతడి ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. తాను ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చానంటూ రవి పంపిన మెసేజ్ అది. దాని ప్రకారం.. కూకట్‌పల్లిలోని తన ఇంటికి రవి చేరుకున్నాక అరెస్ట్ చేశారు.

**పాత మిత్రుడిని గుర్తు పట్టనట్లు నాటకం**

రవి 2007లోనే మహారాష్ట్రలో ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలతో డ్రైవింగ్ లైసెన్స్ సంపాదించాడు. వాటితోనే పాన్‌కార్డు పొందాడు. వాటి ఆధారంగా పోలీసులు రవికి పరిచయమున్న ప్రహ్లాద్, కాళీప్రసాద్, అంజయ్యలను గుర్తించారు. రవిని గుర్తించేందుకు ఇటీవల ప్రహ్లాద్‌ను రప్పించారు. అమీర్‌పేట్‌లో తాను రవితో కలిసి ఉన్నానని ప్రహ్లాద్ చెప్పగా.. రవి మాత్రం.. ప్రహ్లాద్‌ను ఇదే మొదటిసారి చూస్తున్నట్టు నాటకమాడాడు. తాను నడిపేది అసలు ఐ బొమ్మ అని రుజువుందా.. అంటూ రవి పోలీసులను ప్రశ్నించినట్టు సమాచారం. ఈ వ్యవహారంలో మరో ఇద్దరి ప్రమేయంపై పోలీసులు విచారిస్తున్నారు.

# చొరబాటుదారులకు మమత దన్ను

- మొదటి పేజీ తరువాయి

చొరబాటుదారుల్ని తరిమికొట్టడమే ప్రధాన ఎజెండాగా నిలుస్తుందని తెలిపారు. "బెంగాల్ ప్రభుత్వం భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోంది. ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో లేని సమస్య ఇక్కడే ఎందుకు ఉందో మమత సమాధానమివ్వాలి. మేం అధికారంలోకి వచ్చాక చొరబాటుదారుల్ని కాదు కదా.. పక్షుల్ని కూడా రానివ్వనంత దృఢంగా దానిని నిర్మిస్తాం. చొరబాట్ల సమస్య యావద్దేశానిది. దీనివల్ల మన సంస్కృతి-సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయి. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలుతున్నాయి. ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడింది. భాజపాను గెలిపిస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటుచేసి, ఉద్యోగాలు కల్పిస్తుంది" అని హామీ ఇచ్చారు.

**దుశ్శాసనుడు వచ్చారు: మమత**

అమిత్ షా వ్యాఖ్యలపై మమత ఘాటుగా స్పందించారు. ఆయనను దుశ్శాసనుడితో పోల్చారు. దేశంలో ఉగ్రదాడుల్ని ఆపలేకపోయినందుకు ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సరిహద్దులో కంచె ఏర్పాటుకు భూమి ఇవ్వడం లేదన్న వ్యాఖ్యలను తోసిపుచ్చారు. బంకురాలో ఒక సభలో ఆమె పాల్గొని అమిత్ షాపై నిప్పులు చెరిగారు. 'శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బెంగాల్‌కు వచ్చారు. ఎన్నికలు రాగానే దుర్యోధన, దుశ్శాసనులిద్దరూ కనిపిస్తారు. బెంగాల్ నుంచే ఆక్రమణదారులు వస్తున్నారా? కశ్మీర్లో లేరా? పహల్గాంలో దాడులు చేసింది ఎవరు? ఎర్రకోట ఉగ్రదాడి వెనుక ఎవరున్నారు? బెంగాల్‌నే ఆడిపోసుకుంటారెందుకు?' అని ప్రశ్నించారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో జరుగుతున్న అతిపెద్ద కుంభకోణమే 'ఓటర్ల జాబితా ముమ్మర సవరణ' (ఎస్ఐఆర్) అని ఆరోపించారు. చట్టబద్ధమైన ఓటర్లలో ఒక్కరి పేరును జాబితా నుంచి తొలగించినా దిల్లీలోని ఈసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. "ఎస్ఐఆర్ పేరుతో రాష్ట్ర ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారు. దీని కారణంగా ఇప్పటికే 60 మంది మృతిచెందారు. పత్రాల పరిశీలన కోసం వృద్ధులను పిలుస్తున్నారు. ఇలాంటి వేధింపులను ప్రజలు సహించరు. పశ్చిమబెంగాల్‌లో భాజపా అధికారంలోకి రావడానికి వారు అనుమతించరు" అని ఆమె పేర్కొన్నారు.

# వైకుంఠనాథుడి వైభోగం

- మొదటి పేజీ తరువాయి

జరిగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివార్లకు రథరంగ డోలోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు రథాన్ని లాగారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా బుధవారం ఉదయం 4.30 నుంచి 5.30 గంటల నడుమ శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం శ్రీవారి పుష్కరిణిలో జరగనుంది. ఈసారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చామని ఈవో సింఘాల్ తెలిపారు. వీఐపీలకు దాదాపు 4,750 టికెట్లు జారీ చేశామని చెప్పారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ-డిప్ విధానం విజయవంతమైందని హర్షం ప్రకటించారు.

## ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- మొదటి పేజీ తరువాయి

2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను ట్రాన్స్‌జెండర్లకు 100 శాతం సబ్సిడీతో రుణాలు అందించేందుకు ముందుకొచ్చింది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.75 వేల వరకు రుణం మంజూరు చేయనున్నారు. ఇది పూర్తిగా సబ్సిడీతో కూడుకున్నది కావడంతో లబ్ధిదారులు తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఏదైనా రంగంలో నైపుణ్య శిక్షణ పొంది, సొంతంగా చిరు వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి ఈ సాయం అందిస్తారు. 18 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఈ పథకానికి అర్హులని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సాధికారిత శాఖ అధికారులు తెలిపారు.

హైదరాబాద్ జిల్లాకు సంబంధించి ఈ పథకం కింద 30 స్వయం ఉపాధి యూనిట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆసక్తి గల అభ్యర్థులు నాంపల్లిలోని మనోరంజన్ కాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. లేదా %షష.షఎంష్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వచ్చే నెల (జనవరి) 31వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేస్తుంది. మరిన్ని వివరాల కోసం 9640452773 నంబర్‌ను సంప్రదించవచ్చు.

## ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం..

దేశ రాజధాని ఢిల్లీ గగనతల భద్రతను మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఢిల్లీలోని అత్యంత సున్నితమైన వీఐపీ-89 జోన్ పరిధిలో గగనతల రక్షణను కట్టుదిట్టం చేసేందుకు దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ గగనతల రక్షణ వ్యవస్థను 'సుదర్శన చక్ర %-% ఫర్ ఢిల్లీ' అనే ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశ రాజధాని చుట్టూ సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పు ఎదురైనా వెంటనే గుర్తించి, అడ్డుకునే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంటుంది. డ్రోన్లు, మిసైళ్లు, శత్రు యుద్ధవిమానాల నుంచి వచ్చే ప్రమాదాలను ముందే గుర్తించి నిర్వీర్యం చేయడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను డీఆర్‌డీవో స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసింది. దీని అంచనా వ్యయం సుమారు రూ.5,181 కోట్లుగా పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో డ్రోన్ల ద్వారా దాడులు, గగనతల ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో దేశ రాజధాని భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా, భారత సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ మంత్రిత్వశాఖ తాజాగా రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధ సామగ్రి కొనుగోళ్లకు ఆమోదం తెలిపింది. ఈ పెద్ద ప్యాకేజీలో భాగంగానే ఢిల్లీకి సంబంధించిన ఈ గగనతల రక్షణ వ్యవస్థకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం.

గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనే ప్రధాని నరేంద్ర మోదీ 'సుదర్శన చక్ర' వ్యవస్థ గురించి ప్రస్తావించారు. దేశంలోని వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాలు, పౌర కేంద్రాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలను గగనతల దాడుల నుంచి రక్షించేలా బహుళ అంచెల రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని అప్పుడే ప్రకటించారు. ఈ వ్యవస్థలో భాగంగా శత్రు క్షిపణులు, యుద్ధవిమానాలను గుర్తించే అధునాతన రాడార్ వ్యవస్థలు, వాటిని మధ్యలోనే కూల్చివేసే ఇంటర్‌సెప్టర్లు, అలాగే సైబర్ యుద్ధాన్ని ఎదుర్కొనే సామర్థ్యం కూడా ఉండనుంది. డీఆర్‌డీవో, ప్రైవేట్ రక్షణ సంస్థలు, భారత సైన్యం కలిసి ఈ భారీ ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ఇప్పటికే ప్రాథమిక సన్నాహాలు ప్రారంభించినట్లు సమాచారం. మొత్తంగా చూస్తే, ఢిల్లీ గగనతల భద్రతను ఇనుమడింపజేసే దిశగా సుదర్శన చక్ర ప్రాజెక్ట్ దేశ రక్షణ రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనుందని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ప్రియాంక గాంధీ కాబోయే కోడలు ఈ అమ్మాయే!



కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆమె కుమారుడు రైహాన్ వద్రా త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఢిల్లీకి చెందిన తన స్నేహితురాలు అవివా బేగ్‌తో రైహాన్ నిశ్చితార్థం జరిగింది. వీరిద్దరూ గత ఏడేళ్లుగా ప్రేమలో ఉన్నారని, రెండు కుటుంబాల పెద్దల అంగీకారంతో వీరు ఒక్కటవుతున్నారని ఎన్డీటీవీ తన కథనంలో ధృవీకరించింది.

ప్రస్తుతం గాంధీ, వద్రా, బేగ్ కుటుంబాలు రాజస్థాన్‌లోని రణథంబోర్‌లో ఉన్నాయి. అక్కడే నిశ్చితార్థ వేడుకలతో పాటు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్నట్లు సమాచారం. రైహాన్, అవివా కుటుంబాల మధ్య ఎప్పటి నుంచో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మూడు రోజుల క్రితం అవివా తన ఇన్‌స్టాగ్రామ్‌లో రైహాన్‌తో ఉన్న ఫోటోను షేర్ చేస్తూ హార్ట్ సింబల్స్ పెట్టడంతో వీరి బంధంపై స్పష్టత వచ్చింది.

**ఎవరీ అవివా బేగ్?**

అవివా బేగ్ ఢిల్లీకి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్. ఆమె 'అటెలియర్ 11' అనే ఫోటోగ్రాఫిక్ స్టూడియోకి కో-ఫౌండర్‌గా వ్యవహరిస్తోంది. ఢిల్లీలోని మోడరన్ స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె... ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో జర్నలిజం, కమ్యూనికేషన్ కోర్సు పూర్తిచేసింది. ఆమె తీసిన ఫోటోలు ఇండియా ఆర్ట్ ఫెయిర్ సహా పలు ప్రముఖ వేదికలపై ప్రదర్శితమయ్యాయి. కేవలం ఫోటోగ్రఫీ మాత్రమే కాకుండా మీడియా ప్రొడక్షన్, బ్రాండింగ్ రంగాల్లోనూ ఆమె పనిచేసింది. మరోవైపు రైహాన్ వద్రా కూడా విజువల్ ఆర్టిస్ట్‌గా రాణిస్తున్నాడు. పదేళ్ల వయసు నుంచే ఫోటోగ్రఫీపై ఆసక్తి పెంచుకున్న రైహాన్.. వైల్డ్ లైఫ్, స్ట్రీట్ ఫోటోగ్రఫీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తన తల్లి ప్రోత్సాహంతో కళారంగంలో ముందుకు సాగుతున్నాడు.

# జూలూరుపాడు మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటన






**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథీరాం నాయక్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోని లింగన్నపాలెం లో గల శ్రీ సత్యసాయి బాబా ఆలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం జూలూరుపాడు మండలంలోని పలువురు ముఖ్య నాయకులను కలిసి గుండెపుడి జూలూరుపాడు పాపకొల్లు వెళ్లి పలువురు నాయకులను కలిసిన వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆయన వెంట%ఱ% వివిధ ప్రాంతాల నాయకులు ఉన్నారు

# మానవత్వం చాటుకున్న పల్లెర్ల యువకులు



**సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు ఎం డిసెంబర్ 30
అడ్డగూడూర్ మండలం కోటమర్తి గ్రామానికి చెందిన వెంకటేష్ కోటమర్తి నుండి బస్సు లో భువనగిరికి వెళ్తున్నాడు ఆత్మకూరు బస్టాప్ దగ్గరికి రాగానే బీపీ పెరిగి బస్సు లో పడిపోయారు అక్కడే స్థానికంగా ఉన్న పల్లెర్ల యువకులు తుంగ మచ్చగిరి మేడి స్వామి వంగపల్లి మచ్చగిరి వెంకటేష్ ని ఆరోగ్య ఉప కేంద్రంకి తీసుకెళ్లి వారికీ వైద్యం చేయించి వారు కోలుకునే వరకు ఆలనా పాలన చూసికొని పండ్లు అందజేసి వారి బంధువులు వచ్చే వరకు అక్కడే వుండి వారికి అప్పాజెప్పడం జరిగింది

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు నవీన్ శర్మ ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించారు.భక్తులు ఆలయాన్ని రంగు రంగు పూలతో అలంకరించారు. మహావిష్ణు అవతారస్వరూపుడైన శ్రీరాముడు భక్తజనావళికి దేవాలయం ఉత్తరద్వారం నుండి దర్శనమిచ్చారు. గోవిందా గోవిందా జైశ్రీరామ్ అంటూ భక్తులు ఆనంద పారవశ్యంతో పులకించిపోయారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుచ్చిబాబు,నరేశ్ బాబు, బద్రి కాశి ,పోటు కృష్ణ, ఉమరావు, బద్రి నాగేశ్వరరావు, గోదా మంగయ్య,ఆళ్ళ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వైకుంఠ ద్వార దర్శన మహోత్సవం...





- ఉత్తర ద్వార దర్శనంతో తరించిన భక్తజనం...
- వైకుంఠ రాముడిగా అనుగ్రహించిన భద్రాద్రి రామయ్య....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 30,** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవోపేతంగా, భక్తుల హృదయాలను ఉప్పొంగించేలా ఘనంగా నిర్వహించబడ్డాయి. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. వైకుంఠ రాముడిగా అలంకరించబడిన స్వామివారి దివ్య దర్శనంతో భక్తులు పరవశించి, శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే జయజయధ్వానాలతో భద్రాద్రి క్షేత్రం మారుమోగింది.

ఉత్తర ద్వార దర్శనాన్ని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్లతో పాటు సాధారణ భక్తుల కోసం ఏర్పాటు చేసిన వివిధ సెక్టార్లలో భక్తులు శాంతియుతంగా వేడుకలను తిలకించారు. వేదపండితులు, స్థానాచార్యులు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించగా, అర్చకులు 108 ఒత్తులతో మహా హారతి నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా దర్శనం అనంతరం ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు.

ఈ సందర్భంగా స్వామివారు గరుడ వాహనరూపుడిగా శ్రీమహావిష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు విశేష ఆరాధనలు, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వేద పఠనం, గరుడ ప్రబంధాలు, ఇతిహాస పఠనం, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతక పఠనం నిర్వహించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతిని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. భక్తరామదాసు కాలం నుంచీ కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవిరాట్టులకు స్నపన కార్యక్రమం నిర్వహించారు.

ఉత్తర ద్వార దర్శనం అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అండాళ్ అమ్మవారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మవారు, గరుడ వాహనంపై శ్రీ సీతారామ చంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేద మంత్రోచ్చారణల మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలతో వేడుకలు మరింత వైభవాన్ని సంతరించుకున్నాయి.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ప్రతి సెక్టార్‌లో ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులు, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్వయంగా పర్యవేక్షించారు.

ఈ వేడుకకు భద్రాచలం, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి, భక్తులకు, పాత్రికేయులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మధ్యాహ్నం భోజనం పథకం జిల్లాస్థాయి వంటల పోటీలు...

**జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి....**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 30,** పాల్వంచలో జిల్లాలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషనల్ తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం 2025 వంటల పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ముగూడెం పాల్వంచ నందు నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి తెలియజేసినారు 5 అంశాలలో ఈ పోటీలను నిర్వహించారు వంట వండే విధానం పాత్రల శుభ్రత ఆహార భద్రత వ్యక్తిగత పరిశుభ్రత రుచి అంశాలపై పోటీలు నిర్వహించారు ప్రథమ బహుమతి పి మంగమ్మ జడ్పీహెచ్ఎస్ పాత పాల్వంచ ద్వితీయ బహుమతి బి చిట్టెమ్మ జడ్పీహెచ్ఎస్ యానం బైలు తృతీయ బహుమతి పి శివకుమారి జడ్పిహెచ్ఎస్ కుర్రాజుల గుట్ట భద్రాచలం వారు గెలుపొందారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ శంభు ప్రసాద్ ఏసి జి ఈ ఎస్ మాధవరావు పాల్వంచ ఎంఈఓ ఎస్ శ్రీరామ్మూర్తి జడ్జిలుగా బి ప్రకాష్ రావు జరీనా భాను మౌలాలి ఆఫీస్ సిబ్బంది బి నవీన్ బి మోహన్ అర్జున్ విద్యార్థులు వంట ఏజెన్సీలు పాల్గొన్నారు

# సిపిఐ ఉద్యమ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- జనవరి 18న సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సావాలు
- ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ల ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలి
- 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,**సిపిఐ వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో జరిగిన సిపిఐ పట్టణ విస్తృత జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ప్రతి కమ్యూనిస్టు కుటుంబం ఈ చారిత్రక ఉత్సవాల్లో తప్పకుండా పాల్గొనాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు భావజాలం మరింత అవసరమని, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉత్సావాల ప్రచారంలో భాగంగా జనవరి 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచార జత కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలిపారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, పట్టణ నాయకులు నేరెళ్ల రమేష్, గౌనె మణి, విజయలక్ష్మి, వంగ వెంకట్, గడ్డం రాజయ్య, ఎండి యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గోపి కృష్ణ, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు,గుత్తుల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి, తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్త శుద్ధితో యువత లక్ష్యాన్ని చేరుకోవాలి, యువత పైన దేశ భవిష్యత్తు

**ధర్మసాగర్ ఎంపిడిఓ అనిల్ కుమార్**




**సి కె న్యూస్ డిసెంబర్ 30** మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
చిత్త శుద్ధితో యువతలక్ష్యాన్ని చేరుకోవాలని,యువత పైనే దేశం భవిష్యత్ ఆధారపడి ఉందని ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, ఎస్సై దిలీప్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ధర్మసాగర్, వేలేర్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశం అనుసారంగా గెలుపొందిన విజేతలకు ఎస్సై దిలీప్, ఎంపిడిఓ అనిల్ కుమార్ వారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపుగా పయనించాలని కోరారు.ఒక గమ్యం లక్ష్యం వైపు దూసుకెళ్లాలని,ఆటల్లో గెలుపు ఓటమిలో సహజం కానీ ఆటను ఒక స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. జిల్లా, రాష్ట్ర, దేశ అంతర్జాతీయ స్థాయిల్లో ఆటల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మేర యువ భారత్ వాలంటీర్ మండ రాజేష్,ఇసంపల్లి రమేష్,పిడి శ్రీనాథ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు ప్రభాకర్, భాస్కర్,గణేష్, వేణు, గోపాలకృష్ణ, బాబురావు,మంజుల

రవళి,యూత్ సభ్యులు,వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసులకు మాట ఇచ్చిన ప్రకారం ఘాటు రోడ్డు ను సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న మాజీ జడ్పిటిసి వాకిటీ పద్మ అనంతరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఉన్న పుణ్యక్షేత్రం
మచ్చ గిరి గుట్ట ఘాట్ రోడ్ మరమ్మత్తులు చేపట్టిన డిసిసి అధ్యక్షులు వాకిటి వలిగొండ మండల పరిధిలోని అరూర్ మత్స్యగిరి గుట్ట కాలనీలో మంగళవారం కాలనీవాసులు ఎన్నికల సమయంలో ఘాట్ రోడ్ మరమ్మత్తులు గుట్ట పైకి చేయించాలని అడిగినారు అదే ప్రకారం కొండపైకి ఘాట్ రోడ్డు వెంట చెట్లు మరియు రోడ్డుని మరమ్మత్తు జెసిబి డోజర్ల ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి తన సొంత నిధులు నుండి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి గ్రామ సర్పంచ్ సుక్కముత్యాలు,ఉపసర్పంచ్ గొడ్డేటి సత్యం,వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, నాయకులు బండారు నరసింహారెడ్డి,కొప్పుల బాలరాజ్,కొడితల్ల కర్ణాకర్, అనంత చారి,ఆవుల స్వామి,కసిర బోయిన నరసింహ,ఎర్ర వెంకన్న, అర్జున్, శంకరయ్య,వేలిమినేటి రమేష్,యాదగిరి,మనీ, నవీన్,కృష్ణ,సాయి, మహిళలు రాములమ్మ శోభ,కలమ్మ,లక్ష్మమ్మ, వరమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు మరమ్మతులు చేయించినందుకు వాకిటీ పద్మ అనంతరెడ్డి కి ప్రజలు ధన్యవాదాలు తెలిపినారు.

# పారిషియన్ వ్యానిశర్ నవల ఆవిష్కరణ

- మిస్ టీన్ గా ప్రశంసలు అందుకున్న రచయిత్రి అవ్యూక్త
- 13 ఏళ్ల అవ్యక్త గెల్ల కాలగమన నవల
- వ్యాపారుల విద్యావేత్తల అభినందనలతో
- సాహిత్య ఆధ్యాత్మిక కళలతో అలరాడిన
- తాటిపల్లి ప్రాంగణం
- తెలుగు ఇంగ్లీషు భాషలో నవల ఆవిష్కరణ
- లక్ష్మీ సరస్వతి కటాక్షాన్ని సొంతం చేసుకున్న తాటిపల్లి వారి మనవరాలు
- ప్రశంసించిన విద్యావేత్తలు రచయితలు వ్యాపారులు
- పాటలు తెలుగు అనువాదానికి సత్కారం




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్ ),డిసెంబర్ 30,**ప్రముఖ వ్యాపారవేత్త వసుంధర షాపింగ్ మాల్ అధినేత తాటిపల్లి శంకర్ బాబు 13 ఏళ్ల అమెరికా మనవరాలు పార్షియన్ వానిషర్ నవలను అతి చిన్న వయసులో గత నేటి కాల గమన తీరుతెన్నులను కళ్లకు కట్టినట్టుగా రచన చేసి రూపుదిద్దిన సందర్భంగా జరిగిన పుస్తకావిష్కరణ సమావేశం కొత్తగూడెం తాటిపల్లి ప్రాంగణంలో జరిగినది. తాటి పల్లి కుటుంబ మనవరాలు ప్రవాస భారతీయ సంతతికి చెందిన కుమారి అవ్యూక్త రచించిన ఇంగ్లీషు తెలుగు నవలను, ముఖ్య అతిథులు ఇండియన్ వైశ్య ఫెడరేషన్ జాతీయఅధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా, విద్యాసంస్థల విద్యా సంస్కర్త, వ్యాపార వేత్త, దోసపాటి వెంకటేశ్వరరావు ,ఆత్మీయ అతిథులుగా లైన్స్ క్లబ్ ప్రము ఖ్, కోనేరు పూర్ణచంద్రరావు,ఏరియా మేనేజర్ రజేంద్రబాబు,ప్రముఖరాజకీయ,

సంఘసంస్కర్త సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తెలుగు ఇంగ్లీష్ లో ఉన్నటువంటి నవలలను ఆవిష్కరించారు. పారిషియన్ అదృశ్యాలు- పారిషియన్ మాయావి ,నాటి నేటి తరం తీరుతన్నులతో పొందుపరచబడిన అధ్యాయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయంగా ఉన్నాయి. ప్రముఖ వ్యాఖ్యాత, కార్యక్రమ నిర్వాహకులు తేరాల వీరభద్రరావు నవల ధారావాహిక తీరు తెన్నులను కళ్లకు కట్టినట్లు వ్యాఖ్యానం చేశారు రచనల సారాంశము పాటల రూపంలో సాగిన సాహిత్య ప్రాంగణం అందరిని మంత్రముగ్ధులను చేసింది నవలను రచించిన అవ్యక్త అమ్మమ్మ తాతయ్య తాటిపల్లిరాజేశ్వరి శంకర్ బాబుల ఆశీర్వచన పాట అవయుక్త గెల్లా నీ తాతనోయి నా మదిని కదిలించే ఉయ్యాలఓయీ.. రాజరాజేశ్వరి శంకరుల ఆశీస్సు నీ వెంట ఎప్పుడూ నిండు గుండెను.తాటిపల్లి వారి ఆశీస్సులమ్మ అందుకో తాతయ్య అమ్మమ్మ మనస్సు అనే పాట,వారి సంతోషానికి, పిల్లల విద్యోన్నతి ఆనందానికి అవధులు ఆకాశానంటాయి ఈ సందర్భంగా సమావేశ సభాస్థలిలో జరిగిన ఆధ్యాత్మిక సాంస్కృతిక విద్యా కార్యక్రమాలు అమృత వర్ధిని సంగీత గాన కచేరి ప్రముఖ్ అలిపి రెడ్డి ఉదయభాస్కర్ శిష్య బృందం, శ్రీ సరస్వతీ శిశు మందిర్ కూలి లైన్ పాఠశాల ఆచార్యులచే ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక నృత్య సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పారిషియన్ మాయావి అదృశ్యాలుగా తెలుగు వాఖ్యాన సంపుటి పారిషియన్ గత ప్రస్తుత చరితాన్ని ఇప్పటి అప్పటి కాలగమనాన్ని గత ఛాయాచిత్రాల ద్వారా పారిషియన్ మాయావి అదృశ్యాలుగా రచయిత్రికుమారి అవ్యక్త ఇంగ్లీషు పదగుంభాలను తెలుగులో పదిలపరచబడిన తీరుతెన్నుల వాఖ్యానం పలువురిని ఆకర్షించింది కుమారి అవ్యక్త నవల రచనను సంతోష సంబరాలతో తాతయ్య అమ్మమ్మలు జరుపుకునే తీరుతెన్నులు అందరూ అనుసరించే విధంగా కార్యక్రమం అలరించింది విద్యా సంస్కర్త లు ముఖ్య అతిథులు రచయిత్రి కుమారి అవ్యక్తను ఆశీర్వదిస్తూ ప్రశంసా ప్రసంగాలు చేశారు నవలా రచయితగా మిస్ టీన్ గా ప్రశంసలు అందుకున్న రచయిత్రి అవ్యక్త మనవరాలు గా జన్మించటం అదృష్టం అంటూ పేర్కొంటూ ప్రసంగించే అమ్మమ్మా తాతయ్యల, నానమ్మ తాతయ్యాల సందర్భ ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి నవల రచనను, అధ్యాయాలు గా,పాటల రూపంగా అందించిన రామానుజమ్ ఆర్ ఎస్ ఆచార్య ను నవలా రచయిత్రి అవ్యక్త తాతయ్య వసుంధర షాపింగ్ మాల్ చైర్మన్ తాటిపల్లి శంకర్ బాబు, ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె ఛారిటీ చైర్మన్ కే వి రంగా కిరణ్, రాజకీయ సంఘ సంస్కర్తలు నాగ సీతారాములు, ఆళ్ల మురళి,తూము చౌదరి, ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్, నాగేంద్ర త్రివేది, గుడాల అచ్యుత రావు, బోగ నారాయణ,అయిత ప్రకాష్ రావు,కూర శ్రీధర్, కంభంపాటి రమేష్, దార రమేష్,వందనము శ్రీధర్, గునిపాటి ఆనంద్, రాజేంద్ర అగర్వాల్,సరంజన్ అగర్వాల్ , భజరంగ్ అగర్వాల్ విద్యా సంస్క ర్త అబ్దుల్ బాసిత్ ,డాక్టర్లు,న్యాయవాద ప్రముఖ్ పలివెల సాంబశివరావు,పలువురు విద్యావేత్తలు, విశ్రాంత మండల అధికారి విద్యా ప్రముఖ్ డాక్టర్ ప్రభుదయల్, సంఘ ప్రముఖ్ లు పిల్లి రాజేశ్వరరావు,గుర్రం వెంకటరెడ్డి, వాసవీ క్లబ్ సంచాలకులు, దేవీ వాసవీ కన్యకా పరమేశ్వరి పరివార మహిళా సమితి, ఉపాధ్యాయులు, రచయితలు, శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆచార్యులు స్రవంతి, సాహితీ కల్పనలు, ఆచార్యబృదం పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

## గొడుగుపల్లి కి బస్ సౌకర్యం కల్పించిన, మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులకు కృతజ్ఞతలు, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి



**డిసెంబర్ 30 సీ కే న్యూస్ చేగుంట :**చేగుంట / బిటి రోడుకు అడ్డుగా బస్ రాకుండా ఉన్న పొదలు తొలగించిన మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, వివరాల ప్రకారం

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోబస్ నుండి గొడుగుపల్లి గ్రామానికి రావడానికి ఇబ్బంది గా ఉందని జెసిబి తో రోడ్డుకు అడ్డుగా ఉన్న ముళ్లపదను తొలగించడం జరిగింది, దౌల్తాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ మద్దేల స్వామి మాట్లాడుతూ, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గొడుగుపల్లీ గ్రామానికి బసౌకర్యం కల్పించాలని కోరగా బంతిని స్పందించిన మంత్రి గొడుగు పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు, అందుకు మద్దెల స్వామి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో దుర్గని మధుసూదన్, మద్దెల మల్లేష్, నల్ల నరేష్, వార్డ్ సభ్యులు కరే మహేష్, మహిపాల్ రెడ్డి, చక్రం, తదితరులు పాల్గొన్నారు,

## ప్రాథమిక ఉన్నంత పాఠశాలను పరిశీలించిన సర్పంచ్ వీరబాబు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**తిర్లాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో భోజనం సౌకర్యాలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మంగళవారం పరిశీలించడం జరిగింది. విద్యార్థులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సౌకర్యం పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరిస్తానని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హామీ ఇవ్వడం జరిగింది ఇంకా పిల్లలకి కావలసిన నోటుబుక్కు దుస్తులు అన్ని రకాలుగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య తాగునీటి సౌకర్యాన్ని పరిశీలించిన పిమ్మట తక్షణమే మోటారు ఏర్పాటు చేయించి ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు

## జగన్నాథపురం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా నూతన పాలకవర్గం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలోని గ్రామ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో... ప్రజల ఆరోగ్యరీత్యా. దోమలు, కీటకాలు విస్తరించకుండా మరియు గ్రామాన్ని, వీధుల్ని శుభ్రంగా ఉండేటందుకు సైడ్ కాలవల్లో ఉన్నా చెత్తను మురికి నీరుని, పంచాయతీ సిబ్బంది పూడికలు తీశారు.

ఈ కార్యక్రమంలో... సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగల్ గిద్ద రూట్ ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి




**డిసెంబర్ (30) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి .** ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండల కేంద్రంలో నాగల్‌గిద్ద రూట్ లో బస్టాండ్ పక్కన ఆటో కార్మికులు వివిధ గ్రామాలకు వెళ్లే ఆటోలు అక్కడ లైన్ పెట్టుకోవడం జరుగుతుంది అక్కడ ఉన్న షాప్ యజ మానులు మాకు ఇబ్బంది అవుతుందని ఇక్కడ ఆటోలు పెట్టొద్దని ఆటో కార్మికులకు ఇబ్బందులు పెడుతున్నారు వారు రోజు ఆటో నడిపిస్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి అందరికీ తెలిసిన పరిస్థితే కాబట్టి ఆటో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆటో స్టాండ్ ఏర్పాటు చేసి వారికి అండగా నిలవాలని సర్కిల్ ఇన్స్ గారికి విషయం తెలపడంతో షాప్ యజమాన్యాలతో మాట్లాడి ఎవరికి ఇబ్బంది కాకుండా సమస్య పరిష్కరించినందుకు సీఐ శ్రీనివాస్ రెడ్డి గారికి ధన్యవాదాలు కార్మికులకు ఏదైనా సమస్యలు వస్తే తమరు దగ్గరికి వస్తే పరిష్కారం చేస్తామని అండగా ఉంటామని తెలుపడం జరిగింది

కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ కార్మికులు రాజు అంజాగౌడ్ ఇస్మాయిల్ ఇర్ఫాన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ నాగరాజు ఆధ్వర్యంలో.. మాదిగల ఐక్యవేదిక కార్యక్రమం







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండల కేంద్రంలోని . మాదిగ ఐక్య సమావేశం నిర్వహించడం జరిగింది.. ముందుగా లిఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి.. నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఎస్సీ మాదిగ సర్పంచులుగా ఉపసర్పంచులుగా వార్డ్ నెంబర్లుగా.. ఎన్నికైన వారిని శాలవతో సత్కరించి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది....

అంబేద్కర్ నాగరాజ్ మాట్లాడుతూ.పార్టీల సహకారంతో గ్రామ అభివృద్ధి తో పాటు కులాభివృద్ధి కూడా తోడ్పడాలి అని అన్నారు. పార్టీలకి అతీతంగా ప్రతి మాదిగ కులస్తులు రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.వచ్చే ఎంపిటిసి ఎన్నికల్లో కూడా అవకాశం ఉన్నచోట మాదిగల పోటీలు నిలబడాలని కోరారు...

ఈ కార్యక్రమంలో తిమ్మినేనిపాలెం ఎస్సీ మాదిగ సర్పంచి.. కొమ్ము ప్రభు .. కోమట్ల గూడెం పరిశుద్ధ రావు .. తిరుమలపురం వీరబాబు ... రాఘవపురం.. కాంపల్లి కోటమ్మ సర్పంచులు అదేవిధంగా ఉపసర్పంచులు.. గాంధీనగర్ కాలనీ వంగూరి రమేష్ నేరడ బాలయ్య కోట్ల గూడెం శ్యామల ... మరియు 23..మంది ఎస్సీ మాదిగ వార్డ్ నెంబర్... అదేవిధంగా మాదిగల ఐక్యవేదిక సభ్యులు.... మాజీ ఎంపీటీసీ భగవాన్ సిపిఐ సీనియర్ నాయకులు ఏసు బాలకృష్ణ ఎంఆర్పిఎస్ నాయకులు.. రవీంద్ర రాజేష్ ఉపేంద్ర శ్రీనివాసరావు వెంకట్రావు భద్రం తదితరులు పాల్గొన్నారు.

## సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం.

- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.
- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..
- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు.
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,**సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని,తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఫోటోలు,మెసేజ్ లు పంపుతూ బ్యాంక్ అకౌంట్లలో ఉన్న నగదును కాజేయాలని కొత్త కొత్త దారులు ఎంచుకుంటున్నారు.కావునా తెలియని వ్యక్తుల వద్ద నుంచి మెసేజ్ లు వస్తే ఓపెన్ చేయొద్దని ఎస్పీ సూచించారు.

పోలీసుల వారి సూచనలు, నిబంధనలు....

డిసెంబర్ 31వ తేదీన టపాసులు, %శ్రీ%మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదు,అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం.నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం.వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.

ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులపై,రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం,మహిళలను ఇబ్బంది పెట్టినా,అసభ్యంగా ప్రవర్తించినా,అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

మైనర్ డ్రైవింగ్,ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్దకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు..

బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.

పై అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించి నట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యుల తో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

అదేవిధంగా 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఐటిడిఏ పిఓ బి రాహుల్ దంపతులు....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),డిసెంబర్ 30,**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు ఆయన సతీమణి మనిషా రాహుల్ దర్శించుకున్నారు. మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన పిఓ దంపతులకు అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ముందుగా బలపీఠాన్ని దర్శించి గర్భగుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.





# సీతంపేట గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండలంలోని సీతంపేట గ్రామంలో నూతన సర్పంచ్ ఆళ్ల మణెమ్మ మరియు ఉప సర్పంచ్ గొర్రెలకు మేకలకు నట్టల నివారణ ముందుల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

సర్పంచ్ ఆళ్ల మణమ్మ మాట్లాడుతూ సరైన సమయంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు తాపించటం వలన బాహ్య పరాన్న జీవులు మరియు అంతర్గత పరాన్న జీవుల నుండి రక్షించబడతాయిఅని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , రైతులు గోపాలమిత్ర సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో మూడో బహుమతి పొందినపాపకొల్లు పూజిత




**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడుమండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పూజిత జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభను కనబరచి మూడో బహుమతి పొందింది. ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా "తెలంగాణ గణిత ఫోరం" ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో ఆమె రాణించింది. ఈ సందర్భంగా విద్యార్థిని పూజితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్ మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు..

# రైతులకు యూరియా సరఫరా చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు నిదర్శనం

- చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ధర్నా
- అధికారులు తక్షణమే స్పందించి రైతులకు కొరత లేకుండా యూరియాని సప్లై చేయాలి.
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల కమల్ రాజు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల కమల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకాని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం దీ=వా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భం గా లింగాల కమలరాజు మాట్లాడుతు రైతులకు యూరియా సరిపడా సరఫరా చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ చేతగాని తనానికి నిదర్శనమని విమర్శించారు. గతంలో కెసిఆర్ 9ఏళ్ళ పాలనలో రైతులు ఇబ్బందులు లేకుండా వ్యవసాయం పండుగలా చేసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా మేల్కొని రైతులకు సరిపడ యూరియాని సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలోలి %దీ=వా% రైతు సంఘం జిల్లా నాయకులు మంకెన రమేష్, %దీ=వా% మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, తిమ్మినేనిపాలెం సర్పంచ్ ప్రభూదానం, కొమట్లగూడెం సర్పంచ్ పరిశు ద్దరావు, తిరుమలాపురం సర్పంచ్ వీరబాబు లతో పాటు మండల నాయకులుగడ్డం శ్రీను, వేముల నరసయ్య, పొనుగోటి రత్నాకర్, బండి రామారావు, వంకాయలపాటి సత్యనారాయణ, కొల్లి బాబు, పిన్నెల్లి శ్రీనివాస్, కోపూరి నవీన్, నాదెండ్ల సురేష్, నాగిలిగొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, కొలేటి రాధ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపుల వృర్ధాలనుతొలగించిన సర్పంచ్ ఆళ్ల మణెమ్మ



చింతకాని మండలం సీతంపేట గ్రామంలో ముక్కోటి ఏకాదశి శుభదినం సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి నుండి గ్రామ పరిపాలనలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న వృర్థలను తొలగించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముక్కోటి వేళ.. దేవాలయానికి పోటెత్తిన భక్త కోటి

- జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు
- స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అనురాధ దంపతులు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులకు ఆలయంలో ఘన స్వాగతం
- ఎమ్మెల్యే దంపతులకు ఆశీస్సులు అందజేసిన అర్చకులు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు
- భక్తులకు అన్నప్రసాదాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు

**సి కే న్యూస్ షాద్ నగర్:డిసెంబర్ 30:**వైకుంఠ ఏకాదశి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల గోవిందా గోవింద నామస్మరణతో మార్మోగుతుంది. తెల్లవారుజాము నుంచే దేవాలయ వైకుంఠ ద్వారం తెరుచుకోవడంతో దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. జానంపేట శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే, బక్కని నర్సింలు ఆధ్వర్యంలో అంతకుముందు మూల విరాట్టుకు అర్చకులు ఏకాంతంగా కైంకర్యాలను నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వైకుంఠ ద్వారాలను అర్చకులు తెరిచారు. వేకువజామున నుంచి ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులను శ్రీవారి వైకుంఠ ద్వారా దర్శనానికి టీటీడీ అధికారులు అనుమతించారు.

సతీ సమేతంగా శ్రీవారిని దర్శించిన ఎమ్మెల్యే విలపల్లి శంకర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ అనురాధ దంపతులతో పాటు స్థానిక నేత తిరుపతిరెడ్డి, లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ అశోక్, కాంగ్రెస్ మహిళా నేత రమాదేవి దంపతులు తదితరులు ఆలయానికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, అదేవిధంగా ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల కుటుంబ సభ్యుల పేరుపై అర్చకులు అర్చన చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తుల కోసం ఆలయంలో ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ అనురాధ దంపతులు ప్రారంభించారు.ఇదిలా ఉండగా ఉదయం 5.00 గంటలకు సర్వదర్శనం భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనాన్ని కల్పించారు. భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనాని కల్పించారు. ఈ వైకంఠ ద్వార దర్శనానికి వేలాది మంది భక్తులు తరలిరానున్న





నేపథ్యంలో.. భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పించనున్నారు. ఈ దర్శనాలకు భారీగా భక్తులు తరలిరానున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు పటిష్టమైన చర్యలు చేపట్టింది...

## మత్తేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

ముక్కోటి పర్వదినాన ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భావన



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా అనాదికాలంగా వస్తున్న ఆచారంలో భాగంగా..గౌడ సంఘం ఆధ్వర్యంలో.. మత్తేపల్లి గ్రామంలోని భగవంతుని శ్రీ రాములవారిని ఘనంగా వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ %ఌ% జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్లిహాజరై.. భగవంతుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం భగవంతుని ఆశీస్సులు తీసుకొని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆ దేవుని కోరుకున్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు ఆ దేవుని దయవల్ల కుటుంబాల సుఖసంతోషాలతో ఉంచాలని ఆ భగవంతుని కోరారని అన్నారు..

ఈ కార్యక్రమంలో... గౌడ సంఘ పెద్దలు, మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింశెట్టి శ్రీనివాసరావు, మత్తేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలికొండ రామారావు,చేపల సొసైటీ అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, సొసైటీ సొసైటీ మాజీ డైరెక్టర్ వలమల రామారావు, వలమల వెంకటరామయ్య, వలమల నాగేశ్వరరావు,మరియు గౌడ సంఘ కులస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్ణచంద్రుడిని సన్మానించిన హరీష్ రావు

**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ను సర్పంచుల అభినందన సమావేశంలో టిఆర్ఎస్ ప్రతిపక్ష నేత తన్నీరు హరీష్ రావు సన్మానించారు.

పూర్ణచంద్ర రాజు కుటుంబం జెడ్పిటిసి గా ఎంపీపీ గా రెండుసార్లు సర్పంచ్లులు గా సింగిల్ విండో చైర్మన్ గా మూడుసార్లు ఎంపీటీసీ గా గతం లో గెలుపొందారని మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు వారికి తెలిపారు ఇటువంటి వ్యక్తికి తప్పకుండా సన్మానించాలని హరీష్ రావు గారు పూర్ణచందర్ రాజు ను సన్మానించారు

ఈ సందర్భంగా పూర్ణ చందర్ రాజు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మండలంలో



పార్టీని ఇంకా పటిష్టం చేయడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కవిత ఇంద్రారెడ్డి సర్పంచులు ధనలక్ష్మి సోమిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇతర నాయకులు పాల్గొన్నారు

## పాతర్లపాడు గ్రామంలో వాటర్ పైపు లీకేజీ కి శాశ్వత పరిష్కారం...



గ్రామంలో వాటర్ పైపు లీకేజీ కి శాశ్వత పరిష్కారం...

**. సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామం ఎస్సీ కాలనీ చర్చి ఎదుట పొట్ట లావణ్య ఇంటి పరిధిలో ఉన్నటువంటి స్థలంలో గత రెండు నెలలుగా వాటర్ పైపు పగిలి నీటి లీకేజీ జరుగుతుండగా, గ్రామపంచాయతీ ఏర్పడిన వెంటనే దీనిపై స్పందించిన గ్రామ సర్పంచ్ లక్ష్మీ అచ్చయ్య తక్షణమే రిపేర్ పనులు చేపట్టించారు. ఈ మరమ్మత్తుల వల్ల ఆ ప్రాంతంలో నీటి వృధా నిలిచిపోయి, స్థానిక ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు తక్షణ సమస్యలకు పరిష్కారం చూపుతున్న గ్రామపంచాయతీ పాలనపై హర్షం వ్యక్తం అయింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, ఉపసర్పంచ్ దారిల్లి సురేష్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామం ఎస్సీ కాలనీ చర్చి ఎదుట పొట్ట లావణ్య ఇంటి పరిధిలో ఉన్నటువంటి స్థలంలో గత రెండు నెలలుగా వాటర్ పైపు పగిలి నీటి లీకేజీ జరుగుతుండగా, గ్రామపంచాయతీ ఏర్పడిన వెంటనే దీనిపై స్పందించిన గ్రామ సర్పంచ్ లక్ష్మీ అచ్చయ్య తక్షణమే రిపేర్ పనులు చేపట్టించారు. ఈ మరమ్మత్తుల వల్ల ఆ ప్రాంతంలో నీటి వృధా నిలిచిపోయి, స్థానిక ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు తక్షణ సమస్యలకు పరిష్కారం చూపుతున్న గ్రామపంచాయతీ పాలనపై హర్షం వ్యక్తం అయింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, ఉపసర్పంచ్ దారిల్లి సురేష్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన,సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి, చింతకాని, ఎస్సై. వీరేందర్




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండల పరిధిలోన్యూ ఇయర్లివేడుకల వేళ.. హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవులి ...!

సబ్ ఇన్నాస్పెక్టర్,ఆఫ్ పోలీస్ చింతకాని వీరేందర్ అన్నారు న్యూ ఇయర్.వేడుకలు సందర్భంగా మండల ప్రజలకు సూచనలు తెలిపినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని చింతకానిమండల ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని విద్యార్థులకు, యువతకు వారు సూచించారు.

## రామకృష్ణాపురం గ్రామంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలులిజరిపినారు ముక్కోటి పర్వదినాన ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భావన

లిముక్కోటి ఏకాదశి సందర్భంగా అనాదికాలంగా వస్తున్న ఆచారంలో భాగంగా దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో రామకృష్ణాపురం గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో అత్యధిక సంఖ్యలోభక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులైనారులిగ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భరత్ అయ్య గారు భక్తులు ప్రజలు పాల్గొన్నారు

# జిల్లాలో యూరియా ఎరువులకు ఎలాంటి కొరత లేదు.




● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 30,** జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి పంటల సాగును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో యూరియా సరఫరా చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రస్తుత యాసంగి కాలంలో జిల్లాలో మొక్కజొన్న మరియు వరి ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొక్కజొన్న పంట 38,500 ఎకరాల్లో, వరి పంట 8,750 ఎకరాల్లో సాగు అయిందని వెల్లడించారు. వరి నాట్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ విస్తీర్ణం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

ఈ విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా అవసరాన్ని అంచనా వేసి సరఫరా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు మొత్తం 28,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవగా, అందు లో 8,750 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యాయని తలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాముల్లో 1,35,800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అదనంగా 1,51,200 బస్తాల యూరియా త్వరలో జిల్లాకు చేరుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

కావున రైతులు ఎవరూ యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమున్న చోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు నిరంతరంగా యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

రైతులు అవసరానికి మించి యూరియా ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వలన ఇతర రైతుల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని అన్నారుజిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ కష్టం చేశారు.

యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హిందువుల పర్వదినం లేడు.. వైకుంఠ ఏకాదశి...

చింతకాని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**
ముక్కోటి దేవత తో కలిసి మహావిష్ణువు దర్శనమిచ్చే పర్వదినాన,, భగవంతుడి కరుణ కటాక్షాలు,, అందరి పైన ఉండాలని ప్రార్థిస్తూ...

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించి, ఊరేగింపులో పాల్గొన్న.. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మడుపల్లి భాస్కర్ గౌడ్, ఈ కార్యక్రమంలో శ్రీ చెన్నకేశవ ఆలయ కమిటీ చైర్మన్, ఎండపల్లి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు, గోపి స్వామి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఆలయ మెంబర్స్, తూము బిక్షం, చెరుకుపల్లి అరుణ, పెద్ద గుండ్ల వెంకటనారాయణ, కొమ్మిని రామారావు, దేశభయిన వెంకటేశ్వర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

● కలిసి తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. జి విజయ్ కుమార్



**సి కే న్యూస్ షాద్ నగర్:డిసెంబర్ 30:** హైదరాబాద్ నంది నగర్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. జి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కెసిఆర్ గారికి అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు కెసిఆర్ ఎంతో ఆప్యాయతగా ఎం బిసి బిడ్డ రాబోయే రోజుల్లో నీకు మంచి భవిష్యత్తు ఉంది ప్రజల్లోనే ఉండాలని చెప్పారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు స్థితిగతులు రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు

## పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులు తనికిచేసిన -మెదక్ ఎస్పీ



**సి కే న్యూస్ :**చేగుంట / మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, చేగుంట పోలీస్ స్టేషన్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసి పలు రికార్డులు అలానే విచారణలో ఉన్న కేసులను పరిశీలించి రోడ్ యాక్సిడెంట్లు సైబర్ క్రైమ్స్, దొంగతనం గురించి విచారించి, చేగుంట పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు, సైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు సూచనలు ప్రజలకు తెలిపాలని వారు చెప్పారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి, రామంపేట సిఐ ఎస్బి ఇన్స్పెక్టర్, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు,

## తల్లాడలో ఘనంగా జరిగిన క్రిస్టియన్ సోదరుల ప్రేమ విందు ...






● సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమై దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాస్టర్లు
● సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పలు సంఘాల క్రిస్టియన్ పెద్దలు.
● ప్రజా ప్రతినిధులకు,పాస్టర్ పెద్దలకు ఘన సన్మానాలు.

**తల్లాడ డిసెంబర్ 29, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్...**తల్లాడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం సర్వమతాలను సమదృష్టితో చూడాలన్న సంకల్పంతో క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు స్థానిక సంఘ పెద్దలతో ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమం నూతనంగా నిర్మించబడుతున్న అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఉదయం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు,వివిధ గ్రామాల క్రిస్టియన్ సోదరీ,సోదరీమణులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు చూపిన ప్రేమను అనుసరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ( =× ) క్రిస్టియన్ ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేసి అనంతరం ప్రభుత్వం చేత అందించబడుతున్న క్రిస్టమస్ ప్రేమ విందును ప్రతి ఒక్కరు స్వీకరించారు. అనంతరం పలువురుకు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ ఆర్గనైజేషన్ (ఎన్. సీ. సీ,టి సి, ఏఐసీసీ) క్రిస్టియన్ నాయకులు మేకల ప్రసాదరావు, సంఘసాని శ్రీనివాస్,కె. కెనడి రాజు,ఐ. శ్రీనివాసరావు,కె.వి ఇశ్రాయేలు,టి.సాల్మన్ రాజ్,జి.బాబురావు, ఎం.ఇజ్రాయిల్. మండల కాంగ్రెస్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు జి.వి.ఆర్,మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాద్, గొడుగునూరి లచ్చిరెడ్డి,ఆర్.ఐ,టిడిపి నాయకులు ధూపాటి భద్రరాజు,సరికొండ శ్రీనివాసరాజు, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు విశ్వాసులు తదితరులు అధికంగా పాల్గొన్నారు



## వైకుంఠ ఏకాదశి దర్శనానికి భక్తి శ్రద్ధలతో భక్తులు



**డిసెంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట :**
ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని చేగుంట పట్టణ పరిధిలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివచ్చి స్వామివారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అర్చకులు ప్రత్యేకంగా ఉత్సవమూర్తులను అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉత్తర ద్వార దర్శనానికి అనుమతించారు. వందల సంఖ్యలో భక్తులు దేవాలయానికి తరలి రావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## తొడుపునూరి రాజును శాలువాతో సత్కరించిన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్

**డిసెంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట / తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చేగుంట పట్టణానికి చెందిన తొడుపునూరి రాజు తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెదక్ జిల్లా అధ్యక్షులు తొడుపు నూరి రాజు ఎన్నికయ్యారు, వారిని శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్, చందాయిపేట మాజీ సర్పంచ్ స్వర్ణలత బుడ్డ బాగ్యరాజు, జూకంటి రాజగౌడ్, పి ఎస్ ఎస్ సి డైరెక్టర్ సిద్ది రాములు, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు,



## పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లే డి

● బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలదే -
● గరిడెపల్లి కిషోర్ వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు






**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :**
ఖమ్మం జిల్లా వైరానియోజకవర్గ వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ వైరా నియోజక వర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గరిడెపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షులు గరిడెపల్లి కిషోర్ గారు ఐదు మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ మండలాల కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం చేస్తూ సర్వసభ్య సమావేశం ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో నిత్యం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు, ఉచిత బస్సు ప్రయాణం నుండి నేటి సన్న బియ్యం వారికి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే సొంతం అని వారు కొనియాడారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర గృహాలు, సన్న బియ్యం, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు, హాస్టల్స్ లో విద్యార్థులకు మిస్ చార్జీల పెంపకం ఇలా అనేక విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ముందుకు సాగుతున్న వేళ ఈ పథకాలన్నీ ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ దే అని యడ్లపల్లి సంతోష్ గారు తెలిపారు.

ఈ సందర్భంగా గరిడెపల్లి కిషోర్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా వారు కమిటీలను స్పష్టమైన ప్రణాళికతో కూడిన కార్యచరణను వివరించారు.

మండలాల వారీగా యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తూ పనితీరు ఆధారంగా యువజన కాంగ్రెస్లో ప్రమోషన్ తో పాటు ఖాళీగా ఉన్నటువంటి పదవులకు కొత్త ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జూలురుపాడు, ఏన్కూర్, వైరా మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, నిమ్మల నాగేశ్వరరావు, బొల్లం గోపీచంద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పిడియాల వినోద్, ఏన్కూరు వైస్ ప్రెసిడెంట్ భూక్యా రవి, జూలూరుపాడు వైస్ ప్రెసిడెంట్ రాఘవ,వైరా వైస్ ప్రెసిడెంట్ జవజి సతీస్, రాచకొండ సాయి, వేముల శ్రీనాథ్, విజయ్, నిఖిల్, పాపకంట సాయి, సాయి ఆర్.సి, బెన్ని, విలియమ్స్, గోపీనాథ్, నోయల్, ఏదునూరు సాయి, ప్రశాంత్ రంజిత్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీయూ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**డిసెంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట / చేగుంట మండలంలో ఎస్టీయూ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను మండల విద్యాధికారి నీరజా ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం అధ్యక్షులు శ్రీ పెంటా గౌడ్, ప్రధాన కార్యదర్శి గర్దాస్ మనోహర్ రావు, రాష్ట్ర కార్యదర్శి గందె పాండు, వారాల నర్సింలు, జిల్లా కార్యదర్శి చిట్టబోయిన సత్యనారాయణ, కర్రె సిద్ధిరాములు,పంబాల సుధాకర్, ప్రవీణ్,రమేష్,బాలా గౌడ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏదులాపురం ప్రగతికి.. పొంగులేటి ‘శంకు’రవం

- రాష్ట్రానికే ఈ మున్సిపాలిటీని మేలుబంతిగా తీర్చిదిద్దుతాం
- రూ. 61 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారం
- 56 మందికి డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ



**సికె న్యూస్ ప్రతినిధి ,ఏదులాపురం** : ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని హంగులతో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన (రోల్ మోడల్) పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఏదులాపురంలో పర్యటించి సుమారు రూ. 61 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు.

– మౌలిక వసతులే లక్ష్యం

మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలు, సాయి గణేష్ నగర్ ఎన్ఎస్‌పీ కాల్వపై రూ. 15.70 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రతి వీధినీ సీమెంటు రోడ్డుగా మారుస్తామని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

– అర్హులైన పేదలకు ‘ఇందిరమ్మ’ గూడు

ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. “ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ప్రతి సోమవారం లబ్ధిదారులు కట్టుకున్న ఇంటి దశను బట్టి నేరుగా నిధులు జమ చేస్తున్నాం” అని వివరించారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి హామీలను అమలు చేశామని గుర్తుచేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూంల లబ్ధిదారులు 56 మందికి మంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి భక్తులతో ఉప్పొంగిన ఉపమాక



**నక్కపల్లి, సికె న్యూస్ ప్రతినిధి ,**: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో ఉప్పొంగిపోయింది. మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గంలో భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. ధనుర్మాసం ప్రారంభం నుండి మండలంలో వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న మేలుకొలుపు నగర సంకీర్తన భజన బృందాలు ఆయా గ్రామాల నుండి హరినామ స్మరణతో వందలాది మంది భక్తులు పాదయాత్రగా వచ్చి ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పాదయాత్రగా వచ్చిన భజన బృందాల భక్తులకు క్యూలైన్ల ద్వారా కాకుండా నేరుగా స్వామిని దర్శించుకునే అవకాశాన్ని ఆలయ నిర్వహకులు, పోలీసులు ఏర్పాటు చేశారు. చినదొడ్డిగల్లు, కాగిత, ఉద్దండపురం, తదితర గ్రామాల నుండి సుమారు 2వేల మంది నగర సంకీర్తన భజన భక్తులు ఉపమాక కాలినడకన తరలి వెళ్లారు. ఈ భజన బృందాలతో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ పాదయాత్ర గా స్వామి సన్నిధికి చేరుకున్నారు. వేలాది మంది భక్తులు ఒకేసారి తరలి రావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రంగనాథ స్వామి అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని భక్తులు ఆనందభరతులయ్యారు.

# కటౌట్లు చూసి టికెట్లు ఇవ్వం.. గెలిచే ‘గుర్రాల’కే బి-ఫామ్ : మంత్రి పొంగులేటి

- రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ నేతలతో సన్నాహక సమావేశం
- 32 వార్డుల్లోనూ కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కదలాలి
- అభివృద్ధి మన బ్రాండ్.. ప్రచారమే మన ఆయుధం
- వార్డుల వారీగా సమస్యల గుర్తింపు.. నిధుల మంజూరుకు మంత్రి హామీ



**ఖమ్మం (సీ కే న్యూస్):** రాబోయే మున్సిపల్ ఎన్నికల సమరానికి కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమయ్యాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

– ప్రజల్లో ఉండేవారికే ప్రాధాన్యం

మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై మంత్రి కీలక ప్రకటన చేశారు. “కటౌట్లు పెట్టినంత మాత్రాన టికెట్లు రావు. ఎవరు ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతారో, ఎవరికి క్షేత్రస్థాయిలో ప్రజల ఆశీస్సులు ఉంటాయో వారికే బి-ఫాం అందుతుంది. గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. నా సొంత రక్తసంబంధీకులైనా సరే.. ప్రజల మద్దతు ఉంటేనే టికెట్ వస్తుంది” అని స్పష్టం చేశారు. ఏదులాపురంలోని 32 వార్డుల్లోనూ విజయం సాధించడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.

– అభివృద్ధిని ఇంటింటికీ చేరవేయండి

ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని మంత్రి సూచించారు. “ఏదులాపురం పరిధిలో ఒక్క ఉపాధి హామీ పథకంతోనే రూ. 100 కోట్ల నిధులు తెచ్చాం. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రతి ఇంటికీ మేలు చేశాయి. ఈ అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా, వ్యక్తిగత ప్రచారం ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. చేసిన పనిని చెప్పుకోవడంలో మనం వెనకబడకూడదు” అని పేర్కొన్నారు.

– వార్డుల వారిగా ప్రణాళిక

ప్రతి వార్డులో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను (రోడ్ గ్యాప్‌లు, డ్రైనేజీలు, పైప్‌లైన్లు) గుర్తించి వెంటనే అధికారులకు జాబితా ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే ఆ పనులన్నీ పూర్తి చేసేలా నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. “ఇళ్ల స్థలాల విషయంలో పేదలకు అన్యాయం జరగకుండా నాయకులు పర్యవేక్షించాలి. ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత నాది” అని హామీ ఇచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బేబీ స్వర్ణకుమారి, దొబ్బల సౌజన్య, హరినాథ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి



### మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన

**సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్** :జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.
మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది.
ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవోలో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.
గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.
ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవోలో పొందుపర్చాలని కోరారు.
వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.
జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

# అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై టీడీపీ శ్రేణుల సంబరాలు



**నక్కపల్లి ,సికె న్యూస్ ప్రతినిధి ,** అడ్డురోడ్డు కేంద్రంగా కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ పాయకరావుపేట నియోజకవర్గం టీడీపీ శ్రేణులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. నక్కపల్లి లో హెూం మంత్రి అనిత నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హెూం మంత్రి అనిత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిత నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హెూం మంత్రి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమన్నారు. ఇప్పటికే అధికారులు స్థలాన్ని పరిశీలించారని పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం హెూం మంత్రి అనిత నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆమె సారథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, స్టీల్ ప్లాంట్, బొమ్మల పరిశ్రమలతో పాటు అనేక పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో మంత్రి అనిత కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. వీటి ద్వారా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కలగనున్నాయని వ్యాపార రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మరో 3దశాబ్దాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై వైసీపీ నేతలు మాట్లాడే అర్హత లేదన్నారు. ఎస్.రాయవరం మండలం టీడీపీ అధ్యక్షులు అమలంకంటి అబద్ధం మాట్లాడుతూ, అడ్డురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇవ్వని హామీలను కూడా మంత్రి అనిత నెరవేరుస్తున్నారని ప్రశంసించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఎస్.రాయవరం మండల ప్రజల తరపున హెూం మంత్రి అనితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామ్మన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ నాలుగు మండలాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లతో ఆ బ్యూటీ!



సక్సెస్ ఒక్కోసారి ఆలస్యం కావొచ్చు. కానీ సాలిడ్ సక్సెస్ అందుకుంటే? కెరీర్ ఒక్కసారిగా టర్నింగ్ తిరిగిపోతుంది. ఇక్కడ ఆవగింజంత అదృష్టం కూడా కలిసి రావాలండోయ్. తెలుగు అమ్మాయి నయన్ సారిక జర్నీ అలాగే కని పిస్తుంది. %-%గమ్ గమ్ గణేషా%-%తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీకి ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. అదే ఏడాది రిలీజ్ అయిన %-%ఆయ్%-% తో మాత్రం మంచి సక్సెస్ అందుకుంది. యూత్ ఫుల్ స్టోరీతో అమ్మడు యువతకు బాగానే కనెక్ట్ అయింది. ఆ సినిమా సక్సస్ అనంతరం %-%క%-% తో ఏకంగా బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకుంది.ఇందులో హీరో కిరణ్ అబ్బవరంకి జోడీగా సత్యభామ అనే పల్లెటూరి యువతి పాత్రలో ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. లవ్ సీన్స్ లో హీరోతో కెమిస్ట్రీ చక్కగా వర్కౌట్ చేసింది. లుక్స్, క్యూట్ ఎక్స్ ప్రెషన్స్, యాక్టింగ్, డ్యాన్స్ అన్ని పర్ఫెక్ట్ గా కుదిరాయి. ఆ తర్వాత %-%బెంచ్ లైఫ్%-% అనే మరో సినిమా చేసింది. కానీ ఈ సినిమా మాత్రం ఎప్పుడు రిలీజ్ అయిందో కూడా తెలియదు. ఇవన్నీ 2024లో రిలీజ్ అయిన చిత్రాలు. 2025లో మాత్రం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. కానీ 2026 లో మాత్రం రెండు సంవత్సరాలకు తగ్గ ఎంటర్ టైన్ మెంట్ ను అందించే కాన్ఫిడెన్స్ తో దిగుతుంది.ప్రస్తుతం శ్రీ విష్ణు హీరోగా నటిస్తోన్న %-%విష్ణు విన్యాసం%-%లో నటిస్తోంది. సెట్స్ లో ఉందీ చిత్రం. అన్ని పనులు పూర్తి చేసుకుని ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అలాగే మరో యువ హీరో సంగీత్ శోభన్ హీరోగా నటిస్తోన్న మరో చిత్రంలోనూ హీరోయిన్ గా ఎంపికైంది. నిహారిక కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ప్రస్తుతం ఆన్ సెట్స్ లో ఉన్న సినిమా వచ్చే ఏడాది రిలీజ్ అవుతుంది. కన్నడ నటుడు గోల్డెన్ స్టార్ గణేష్ హీరోగా నటిస్తోన్న చిత్రంలోనూ నయన్ సారిక నాయికగా ఎంపికైంది. %-%పినాక%-% టైటిల్ తో రూపొందుతున్న చిత్రమిది.ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ అనంతరం ప్రేక్షకులకు కనెక్ట్ అయితే గనుక సారిక ఇమేజ్ పాన్ ఇండియాకు రీచ్ అవుతుంది. ఈ చిత్రాన్ని పీపూల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఇవన్నీ 2026లో రిలీజ్ అయ్యే ప్రాజెక్టులే. ఇవిగాక మరికొన్ని ప్రాజెక్ట్ లకు సైన్ చేసింది. కానీ వాటి వివరాలు మాత్రం గోప్యంగా ఉంచింది. ఎంతో మంది తెలుగు అమ్మాయిలున్నా? వాళ్లెవ్వరికీ రాని అవకాశాలు నయన్ అందుకోవడంలో లక్కీ గాళ్ అనే మరోసారి ప్రూవ్ అయింది.

**రితికా నాయక్ మెజెంటా చీర మీరు చూడాల్సిందే**



**శార్వరి తెల్లటి రంగులో వేడిని పెంచింది, ఇంటర్నెట్ దూరంగా కనిపించదు**





## రాజాసాబ్ బ్యూటీ వీపందం

క్యూట్ లుక్స్, చిక్లెట్ చిక్స్‌తో కుర్రకారు గుండెల్లో గుబులు పెంచుతోంది ఈ బ్యూటీ. రాజాసాబ్ చిత్రంతో తన లక్ చెక్ చేసుకునేందుకు సిద్ధమవుతున్న ఈ క్యూట్ బ్యూటీ పేరు రిద్ధి కుమార్. చెన్నై కి చెందిన ఈ క్యూటీ ఇంతకుముందు - లవర్ - అనే చిత్రంతో తెరకు పరిచయమైంది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ ప్రభాస్ సినిమాల్లో అవకాశాలు అందుకుంటోంది. ప్రస్తుతం - రాజాసాబ్ - తన కెరీర్‌కి బిగ్ బ్రేక్ నిస్తుందని రిద్ధి కుమార్ ఆశిస్తోంది. ఇటీవలి - రాజా సాబ్ - కి సోషల్ మీడియాలలో ప్రచారం కల్పిస్తూ, రిద్ధి రెచ్చిపోతోంది. ముఖ్యంగా తన స్వస్థలం చెన్నైలో రాజా సాబ్ కి బోలెడంత హైప్ క్రియేట్ చేస్తోంది. ఇంతకుముందు పాటల ఆవిష్కరణ కార్యక్రమంలో రిద్ధి సందడి చాలా హుషారెత్తించింది. వేదికపై ఎందరు ఉన్నా రిద్ధి ముందు నిలబడలేకపోయారంటే తన సందడి ఏ రేంజులో ఆకర్షించిందో అర్థం చేసుకోవచ్చు. రిద్ధి కుమార్ ఇటీవల సోషల్ మీడియా సంచలనంగా అందరి హృదయాల్లో నిలిచి ఉంది. తనకు విపరీతమైన హైప్ లేకపోయినా కానీ, తన లుక్స్, గట్స్ తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారుతోంది.

ముఖ్యంగా -రాధే శ్యామ్ - తర్వాత ప్రభాస్‌తో రెండోసారి కలిసి నటిస్తోంది. ఇది తనకు స్వస్థలం చెన్నైలోను క్రేజ్ పెంచుతోంది. భారతదేశంలోని బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్ సరసన రిద్ధి కపూర్ ఆవకాశాలు అందుకుంటోంది. రాజా సాబ్‌లో మెయిన్ స్ట్రీమ్ నాయికలుగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించినా కానీ, రిద్ధి కూడా ప్రభావవంతమైన పాత్రతో ఆకట్టుకోనుందని తెలిసింది.తాజాగా రిద్ధి బ్యాక్ లెస్ ఫోజ్ తో గుబులు పెంచుతోంది. డార్క్ నేవీ బ్లూ ఫ్రాక్ ధరించిన రిద్ధి కుమార్ చురుకైన చూపులతో గుండె గుల్ల చేస్తోంది. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది. ఒక్కో సినిమాతో గ్లామర్ ప్రపంచంలో తన కెరీర్ రన్ ని మెరుగుపరు చుకోవాలని ప్రయత్నిస్తున్న ఈ చెన్నై చంద్రానికి ఆల్ ది బెస్ట్ చెబుతోంది తెలుగు యూత్.